# ఓరియంట్ ఎలక్ట్రిక్ ఆవిష్కరణ

గవర్నర్‌పేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఓరియంట్ ఎలక్ట్రికల్స్ ఇటీవల తన నూతన బ్రాండు గుర్తింపు ఓరియంట్ ఎలక్ట్రిక్‌ను ఆవిష్కరించినట్లు సికె బిర్లా గ్రూపు సిఇఒ మనోజ్‌వర్మ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యతతో కూడిన అనుభవాన్ని అందించేందుకు ఓరియంట్ ఎలక్ట్రిక్ తన విస్తృత శ్రేణి ఉత్పతులను ఒకే చోట లభించేలా అందమైన విన్యాసాల్లో, ఇంధన సామర్థ్యం కలిగిన లైటింగ్ ఉత్పత్తులు, ఫ్యాన్లు, ఇతర గృహోపయోగ ఉపకరణాలతో బ్రాండు గుర్తింపుకు మరింత ప్రాచుర్యం కల్పించనుందని ఆయన తెలిపారు. బ్రాండు ప్రచారంలో భాగంగా ఒక టివి వాణిజ్య ప్రకటనను కూడ ఆవిష్కరించినట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.